తహసీల్ బోర్డు కనిపిస్తోంది..

'నమస్తే' కథనానికి స్పందన

చెట్ల కొమ్మలు తొలగించడంతో కనిపిస్తున్న తహసీల్ ఆఫీసు బోర్డు

శాయంపేట, సెప్టెంబర్ 9 : శాయంపేట తహసీల్దార్ కార్యాలయం బోర్డు స్పష్టంగా కనిపిస్తోంది. బోర్డు ముందు చెట్లు పెరిగి బోర్డు సరిగా కనిపించకపోయేది. ఈ క్రమంలో సోమవారం 'తహసీల్ బోర్డును కమ్మేసినయ్' శీర్షికతో నమస్తేలో కథనం ప్రచురితమైంది. తహసీల్ కార్యాలయ అధికారులు స్పందించి బోర్డు చుట్టూ ఉన్న చెట్ల కొమ్మలను పూర్తిగా తొలగించారు. బోర్డు స్పష్టంగా కనిపించేలా చేశారు.

గృహజ్యోతి విద్యుత్ మీటర్ల ఏర్పాటుకు సర్వే

శాయంపేట/ఐనవోలు, సెప్టెంబర్ 9 : గృహజ్యోతి విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేసుకోవాలని విద్యుత్ అధికారులు సోమవారం సర్వే చేపట్టారు. శాయంపేట మండల పరిధిలోని శాయంపేట సెక్షన్‌లో విద్యుత్ మీటర్ల ఏర్పాటుపై నోడల్ అధికారులు కమలాపూర్ ఏడీఈ పైడయ్య, ఇన్‌హౌస్ ఏడీఈ గంగారెడ్డి గ్రామాల్లో ఇంటింటా సర్వే చేపట్టారు. ఈ నెల 17 నుంచి నిర్వహించనున్న ప్రజాపాలన కార్యక్రమంలో విద్యుత్ మీటర్లు లేనివారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. విద్యుత్ శాఖ ఏఈలు రాజ్‌కుమార్, లక్ష్మణ్, రాములు, చొక్కారావు, సుదర్శన్, స్వామినాయక్ ఉన్నారు. అలాగే, ఐనవోలు మండలంలో విద్యుత్ మీటర్లు లేనివారు గృహజ్యోతి మీటర్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఏఈ శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

తహసీల్దార్‌ను కలిసిన రేషన్ డీలర్లు

తహసీల్దార్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న డీలర్లు

శాయంపేట, సెప్టెంబర్ 9 : శాయంపేట తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కల్వల సత్యనారాయణను మండలంలోని రేషన్ డీలర్లు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తహసీల్దార్‌కు బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. డీటీ ప్రభావతి, డీలర్లు రఘుసాల బాపూరావు, కాంబత్తుల ప్రకాశం, కుసుమ మల్లయ్య, అశోక్, సుధాకర్, కుమారస్వామి, కొమురయ్య, చరణ్ ఉన్నారు.

ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలి

కాజీపేట, సెప్టెంబర్ 9 : సీపీఎం మహా శాఖలోని సభ్యులందరు ప్రజా సమస్యల పై పోరాటాలకు సిద్ధం కావాలని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు చుక్కయ్య పిలుపునిచ్చారు. కాజీపేటలో మహాసభ శాఖ సభ్యుడు గౌని సాంబయ్య అధ్యక్షతన సోమవారం సమావేశం జరిగింది. శాఖ సభ్యులందరూ నూతన కమిటీ కార్యదర్శిగా బొల్లెపోగు ఇందరను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో మండల సభ్యుడు ఓరుగంటి సాంబయ్య, అనిత, శనిగారపు నాగరాజు, ఇందిర, మైదం శ్రీను పాల్గొన్నారు.

మహిళలపై వేధింపులు అరికట్టాలి

దామెర, సెప్టెంబర్ 9 : కోగిల్వాయిలో సఖీ వన్‌స్టాప్ కేంద్రం ఆధ్వర్యంలో మహిళలకు చట్టాలపై సోమవారం అవగాహన సదస్సు జరిగింది. లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి, కేస్ వర్కర్ హరిత మాట్లాడుతూ.. మహిళలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులను అరికట్టాలన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్నా టోల్‌ఫ్రీ నంబర్ 181కు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శి సరళ పాల్గొన్నారు.

ఎంఈవోకు మధ్యాహ్న భోజన వర్కర్ల వినతి

వినతిపత్రం ఇస్తున్న మధ్యాహ్న భోజన వర్కర్లు

ఎల్కతుర్తి, సెప్టెంబర్ 9 : తమ సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన వర్కర్లు సోమవారం ఎంఈవోకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కాంట్రాక్టును ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం మానుకోవాలన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా తమకు రూ.10వేలు చెల్లించాలని, 5 నెలల పెండింగ్ బిల్లులు, వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమ, మంగళవారాల్లో టోకెన్ సమ్మె చేస్తున్నామని, దసరాలోపు డిమాండ్లను నెరవేర్చకపోతే అక్టోబర్ 14 నుంచి నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు గడ్డం లలిత, ప్రధాన కార్యదర్శి ధర్మల రామ్మూర్తి, తోకల రమ, నర్ర స్వరూప, బొంకూరి లక్ష్మి, అర్తం కవిత, మాట్ల సరోజన, పోతిరెడ్డి శంకరమ్మ, అమ్మక్క, చిలుముల జయ, వేల్పుల సువర్ణ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331762

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

RETIRED POLICE SUB INSPECTOR (SI) కావలెను.
యాడ్ ఏజెన్సీ కోసం సబ్ ఇన్‌స్పెక్టర్ ర్యాంకులో రిటైర్డ్ పోలీసు అధికారిని కన్సల్టెంట్‌గా నియమించుకోడానికి వెతుకుతున్నాము. నెలవారీ వేతనం నెలకు రూ. 30,000/- నెలలో 10 రోజులు మాత్రమే పని దినాలు.
వివరాల కోసం సంప్రదించండి
Suryodaya Colony
Near Kamineni Hospital, LB Nagar
Hyderabad-500074
Cell: 8499000333
You Can Also Send your Details to
hrsribalajiads@gmail.com

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

హనుమకొండ : కాళోజీకి నివాళులర్పిస్తున్న ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి

వరంగల్ : కాళోజీ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ లలితాదేవి

వరంగల్ : బల్దియా కౌన్సిల్ హాల్‌లో పూలమాల వేస్తున్న అదనపు కమిషనర్ రాజేందర్‌రెడ్డి

కాళోజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కవులు

ప్రజాకవికి ఘన నివాళి

- ఘనంగా కాళోజీ జయంతి
- విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసిన నాయకులు, అధికారులు
- జిల్లా వ్యాప్తంగా వేడుకలు

కాళోజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎంపీ వినోద్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు

నమస్తేతెలంగాణ నెట్‌వర్క్, సెప్టెంబర్ 9: ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని జిల్లా వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఊరూరా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన రచనలను కొనియాడారు. నక్కలగుట్టలోని కాళోజీ విగ్రహానికి కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డితో కలిసి కలెక్టర్ ప్రావీణ్య పూలమాల వేసి నివాళులర్పించారు. కాళోజీ రచనలు భావితరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. అలాగే, నక్కలగుట్టలోని టీజీఎన్పీడీసీఎల్ కార్పొరేట్ ఆఫీసులో సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి, కేయూలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీ మల్లారెడ్డి నివాళులర్పించారు. కాగా, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో జరిగిన కాళోజీ జయంతి వేడుకలో పాల్గొని నివాళులర్పించారు. బల్దియా కార్యాలయంలో అదనపు కమిషనర్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో, డీఎంహెచ్‌వో కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితాదేవీ ఆధ్వర్యంలో కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే, కాజీపేట తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బావుసింగ్. పరకాల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు, పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోష్‌కుమార్, ఆత్మకూరులో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, కమలాపూర్‌లో ఎంపీవో రవి, శాయంపేటలో తహసీల్దార్ కల్వల సత్యనారాయణ ఆధ్వర్యంలో కాళోజీ జయంతి నిర్వహించారు. అలాగే, దామెర మండలం ఓగ్లాపూర్‌లో డిస్నీల్యాండ్ ఇంటర్నేషనల్ స్కూల్, దామెర క్రాస్‌లోని ఎన్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో, ధర్మసాగర్ ప్రభుత్వ జూనియార్ కాలేజీలో కాళోజీ చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు నివాళులర్పించారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూరు ఏకేవీఆర్ జూనియర్, డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో, ఐనవోలు ఎంపీపీ పాఠశాలలో సీఎంవో బోయినపల్లి రాధ ఆధ్వర్యంలో కాళోజీ జయంతి నిర్వహించారు. హసన్‌పర్తి చింతగట్టు క్యాంపులోని డీటీవో కార్యాలయంలో వెహికిల్ ఇన్‌స్పెక్టర్లు కిశోర్‌బాబు, రమేశ్ రాథోడ్, వేణుగోపాల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఏవో దేవిడ్‌రాజ్, డీటీవో వేణుగోపాల్ పాల్గొన్నారు.

కాళోజీ విగ్రహం వద్ద మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

హసన్‌పర్తి : చింతగట్టులోని రవాణాశాఖ కార్యాలయంలో..

పరకాల : కాళోజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంపీడీవో

కాజీపేట : తహసీల్దార్ కార్యాలయంలో..

ధర్మసాగర్ : ప్రభుత్వ జూనియర్ కాలేజీలో..

ఐనవోలు: మండల ప్రజాపరిషత్ పాఠశాలలో..

ఆత్మకూరు : నివాళులర్పిస్తున్న ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి

కమలాపూర్ : నివాళులర్పిస్తున్న ఎంపీడీవో బాబు

భీమదేవరపల్లి : ఏకేవీఆర్ డిగ్రీ కళాశాలలో..

దామెర : డీస్నీల్యాండ్ స్కూల్‌లో..

శాయంపేట : నివాళులర్పిస్తున్న తహసీల్దార్, డీటీ

గుండెపోటుతో విలేకరి మృతి

సంతాపం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

హింగె అశోక్ (ఫైల్)

ఎల్కతుర్తి, సెప్టెంబర్ 9 : మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన విలేకరి హింగె అశోక్ (48) సోమవారం గుండెపోటుతో మృతి చెందాడు. అశోక్‌కు 15 రోజుల క్రితం గుండెపోటు రాగా కరీంనగర్‌లోని ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌కు తీసుకెళ్లారు. మూడు రోజుల క్రితం వైద్యులు ఆపరేషన్ చేశారు. ఈ క్రమంలోనే అశోక్ ఆరోగ్య పరిస్థితి విషమించి మృతి చెందాడు. అతడికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ అతడి కుటుంబసభ్యులకు ఫోన్ చేసి సంతాపం వ్యక్తం చేశారు.

లోన్స్ నిర్వాహకుల వేధింపులతో యువకుడు..

ప్రశాంత్(ఫైల్)

ధర్మసాగర్, సెప్టెంబర్9: లోన్స్ నిర్వాహకుల వేధింపులతో గుండెపోటుతో యువకుడు మృతి చెందిన ఘటన హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని పెద్దపెండ్యాల గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. కుటుంబసభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం...గ్రామానికి చెందిన సిక ప్రశాంత్(32) రోజు వారి కూలీ. తన అవసరాల నిమిత్తం పలు ప్రైవేటు సంస్థల్లో లోన్స్ తీసుకున్నాడు. ఆ డబ్బులతో ఇల్లు నిర్మించుకున్నాడు. తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలని ఆ సంస్థలకు చెందిన వారు తరచూ వేధించడంం, ప్రతి నెలా ఈఎంఐలు కట్టాలని చెప్పేవారు. రుణాలు తీర్చడం ఎలా అని తీవ్ర ఒత్తిడికి గురయ్యాడు. దీంతో మానసిక ఆందోళనకు గురై సోమవారం గుండెనొప్పి రావడంతో చికిత్స నిమిత్తం దవాఖానకు తీసుకపోతుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి భార్య ఒక కూతురు ఉన్నారు.

జాయింట్ కమిషనర్‌గా రాజేంద్రప్రసాద్

బాధ్యతలను స్వీకరిస్తున్న రాజేంద్రప్రసాద్

నయీంనగర్, సెప్టెంబర్ 9 : వరంగల్ లేబర్ ఆఫీస్ జోనల్ జాయింట్ కమిషనర్‌గా రాజేంద్రప్రసాద్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రమశక్తి అవార్డు గ్రహీతలు శ్యాంసుందర్, తాటి సత్యనారాయణ, అసిస్టెంట్ కమిషనర్ వెంకట్ రాములు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు వినోద్, చాణక్య, రాజకుమారి, రజిత ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

గ్రీవెన్స్ అర్జీలను వెంటనే పరిష్కరించాలి

కలెక్టర్ ప్రావీణ్య

సమస్యను వింటున్న కలెక్టర్ వీ ప్రావీణ్య

హనుమకొండ, సెప్టెంబర్ 9 : వివిధ సమస్యల పరిష్కారం కోసం గ్రీవెన్స్‌లో ప్రజలు అందజేస్తున్న అర్జీలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజల నుంచి ఆమె వినతులను స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులకు పంపించారు. మొత్తం 92 విజ్ఞప్తులు వచ్చినట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేశ్, నారాయణ పాల్గొన్నారు.

నేడు చాకలి ఐలమ్మ వర్ధంతి..

హంటర్‌రోడ్డులో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి మంగళవారం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, కుల సంఘాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రూ.2లక్షల రుణమాఫీ వర్తింపజేయాలి

ధర్నా నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

ఐనవోలు, సెప్టెంబర్ 9 : బ్యాంక్ లోన్ ఉన్న ప్రతి రైతుకు రూ. 2 లక్షల రుణమాఫీ వర్తింపజేయాలని సీపీఎం మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతులు, పార్టీ శ్రేణులతో కలిసి ధర్నా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు మందు రైతులందరికీ రూ. 2లక్షల రుణ మాఫీ చేస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ కార్డుకు రుణమాఫీకి లింక్ చేసి, కొర్రీలు పెట్టడం రైతులను మోసం చేయడమేనన్నారు. రేషన్ కార్డు కాకుండా పట్టా పాస్ బుక్కును పరిగణలోకి తీసుకుని రూ.2 లక్షల్లోపు అప్పు ఉంటే మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు పెట్టుబడి సాయం యాసంగి పంటకు మాత్రమే ఇచ్చి వానకాలం పంటకు ఇవ్వకుండా ప్రభుత్వం చేతులు దులుపుకుందన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు మడిగ నాగరాజు, గుండెకారి బాబురావు, దీకొండ ఉప్పలయ్య, కొంకాల కవిత, గోపాల్ రావు, చిన్న మహేందర్, శ్రీధర్, రాజిరెడ్డి, మోహన్‌రావు, రాజేందర్, భిక్షపతి, కిషన్‌రావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నలుగురు నకిలీ విలేకరుల అరెస్ట్

వివరాలు వెల్లడిస్తున్న ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణరెడ్డి

సుబేదారి, సెప్టెంబర్ 9 : ప్రెస్ పేరుతో వసూళ్లకు పాల్పడుతున్న నలుగురు నకిలీ రిపోర్టర్లను సుబేదారి పోలీసులు అరెస్ట్ చేశారు. సోమవారం సుబేదారి పోలీసు స్టేషన్‌లో సీఐ సత్యనారాయణరెడ్డి వివరాలు వెల్లడించారు. న్యూశాయంపేటకు చెందిన వంగ సాయికృష్ణ ఎంసీఏ చదివి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. సాయికృష్ణ క్లాస్‌మేట్స్ వరంగల్ కాపువాడకు చెందిన కోడం గణేశ్, పెద్దూరు మహేశ్, ఆటోనగర్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి గుండాల సందీప్ ఆదివారం రాత్రి హంటర్‌రోడ్డు శివారు రైల్వేట్రాక్ పక్కన మద్యం సేవిస్తున్నారు. కాగా, ఆ మార్గంలో వెళ్తున్న టిప్పర్‌ను ఆపి డ్రైవర్ వద్ద ఉన్న రూ.400, ఫోన్ పే ద్వారా మరో రూ.1500 సాయికృష్ణకు ట్రాన్స్‌ఫర్ చేసుకున్నారు. తర్వాత టిప్పర్‌ను న్యూశాయంపేట డంపింగ్‌యార్డుకు తీసుకెళ్లారు. డంపింగ్‌యార్డ్‌లో ఉన్న సూపర్‌వైజర్‌ను నలుగురు నిందితులు బెదిరించి, లారీ ఓనర్ సురేశ్‌రావు ఫోన్ నంబర్ తీసుకుని ఫోన్ చేశారు. తాము విలేకరులం, హ్యూమన్ రైట్స్ ఆఫీసర్లమంటూ బెదిరించారు. వెంటనే సురేశ్‌రావు తన అనుచరులతో అక్కడి చేరుకోగా వారు పారిపోయారు. సురేశ్‌రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

శిబిరంలో వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

పరకాల, సెప్టెంబర్ 9 : ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని రాయపర్తి పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ స్వాతి అన్నారు. నడికూడ మండలంలోని ముస్త్యాలపల్లి, పరకాల పట్టణంలో వైద్య శిబిరాలను నిర్వహించారు. వరుస వర్షాలతో నీరు కలుషితమై ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు ఆనూహ్య, అపర్ణ పాల్గొన్నారు.

జిల్లా సరాసరి వర్షపాతం 7.8 మిల్లీమీటర్లు

హనుమకొండ, సెప్టెంబర్ 9 : జిల్లాలో సోమవారం వరకు 7.8మిల్లీమీటర్ల సరాసరి వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. అత్యధికంగా శాయంపేట మండలంలో 15.8మిల్లీమీటర్ల వర్షపాతం నమోదుకాగా, అత్యల్పంగా వేలేరు మండలంలో 2.8మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. భీమదేవరపల్లి మండలంలో 3.5మిల్లీమీటర్లు, ఎల్కతుర్తిలో 6.2, కమలాపూర్‌లో 5.5, హసన్‌పర్తిలో 9.7, ధర్మసాగర్‌లో 4.4, కాజీపేటలో 6.4, హనుమకొండలో 13.3, ఐనవోలులో 5.2, పరకాలలో 5.9, దామెరలో 7.6, ఆత్మకూరులో15.1 మిల్లీమీటర్లు, నడికూడ మండలంలో 8.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారిక గణాంకాలు తెలుపుతున్నాయి.

కార్యక్రమంలో మాట్లాడుతున్న కేయూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి

'ఉత్తమ ఫలితాలతో ముందుకెళ్తున్న కేయూ కో ఎడ్యుకేషన్ ఇంజినీరింగ్ కాలేజీ'

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 9 : ఉత్తమ ఫలితాలతో కాకతీయ విశ్వవిద్యాలయం కో-ఎడ్యుకేషన్ ఇంజినీరింగ్ కాలేజీ ముందుకు వెళ్తున్నదని రిజిస్ట్రార్ మల్లారెడ్డి అన్నారు. ఇంజినీరింగ్ కాలేజీ కో-ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ రమణ అధ్యక్షతన 'కాలేజీ 15వ వ్యవస్థాపక దినోత్సవం' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంతోమంది ఈ కాలేజీ నుంచి చదువుకొని ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉండడం అభినందనీయమన్నారు. కాలేజీ అభివృద్ధికి సహకరించిన పూర్వ ప్రిన్సిపాళ్లు, బోధనా సిబ్బంది, ఉద్యోగులు, పూర్వవిద్యార్థులను అభినందించారు. కాలేజీ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. 2009లో 4 బ్రాంచ్‌తో ప్రారంభమైన కాలేజీ 2013లో రెండు బ్రాంచ్‌లు, 2021లో మరొక బ్రాంచ్‌తో మొత్తం 7 బ్రాంచ్‌లతో విజయవంతంగా నడుస్తున్నదని, మౌలిక వసుతులు కూడా సమకూర్చుతున్నట్లు తెలిపారు. సహాయ రిజిస్ట్రార్ నేతాజీ, లైబ్రరీ అసిస్టెంట్ సుజాత, ప్రభాకర్, రాధిక, సుమలత, అసిం ఇక్బాల్, లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు.

ఫైనలియర్ విద్యార్థులతో ప్రొఫెసర్ శ్రీనివాసరావు

'దేశ అభివృద్ధిలో మానవ వనరులే కీలకం'

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 9 : దేశ అభివృద్ధిలో మానవ వనరులే కీలకమని కాకతీయ విశ్వవిద్యాలయ ప్రభుత్వ పాలన, మానవ వనరుల నిర్వహణ విభాగాధిపతి ప్రొఫెసర్ పెదమళ్ల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం విభాగ చివరి సంవత్సరం విద్యార్థుల ప్రాజెక్ట్ పూర్తయిన సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వ్యవస్థ నిర్మాణం, పటిష్టత, వ్యవస్థ ఉన్నతికి మానవ వనరులే క్రియాశీలకపాత్ర పోషిస్తాయని, వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ ప్రొఫెసర్ తోపుచర్ల యాదగిరిరావు, ప్రభుత్వ పాలనా విభాగం అధ్యాపకులు చీకటి శ్రీను, బుర్రి ఉమాశంకర్, మోహన్, ప్రవీణ్‌కుమార్, తేజావత్ బాబు పాల్గొన్నారు.